# పేచీ పూచీ ఉన్నకథ

"రెండిడ్లీ- ఓ స్ట్రాంగ్ కాఫీ."

"సారీ ! ఈ బల్ల నాదికాదు" అన్నాడు సర్వేశ్వర్రావ్.

"ప్రొప్రైటర్ ! వాటీజ్ దిస్ నాన్సెన్స్.... ఆర్డర్ ఇస్తే ఈ బల్ల నాది కాదంటాడు. ఈ సెర్వర్‌ని గల్లాపెట్టెదగ్గిర కూర్చోపెట్టి పూజచేయండి.... అర్జంట్‌గా ఇడ్లీ, కాఫీ ఇస్తారా, పొమ్మంటారా" అంటూ కేకలేశాడు డాక్టర్ చిదానందం.



"సారీ డాక్టరుగారు. ఒక్క నిమిషంలో తెప్పిస్తా.... కొద్దిగా శాంతించండి.... ఒరే అప్పారావ్.... స్టుపిడ్.... ఎక్కడ తగలడ్డావ్.... వెంటనే డాక్టర్‌గారిక్కి వేడి వేడి ఇడ్లీ రెండు. నెయ్యి కారంపొడివెయ్యి. స్ట్రాంగ్ కాఫీ పట్రా" అంటూ ఆ బల్ల చూసే సర్వర్ అప్పారావ్‌ని కేకలేసి ఆర్డరిచ్చాడు ప్రొప్రయిటర్ రాజారావు.

"ఆ సర్వర్‌ని డిస్మిస్ చేయకపోతే మీ హోటల్‌కి చెడ్డ పేరొస్తుంది" అన్నాడు డాక్టర్ చిదానందం బిల్లు చెల్లిస్తూ

"అలాగే స్సార్!"

ఆ రాత్రి హోటల్ వర్కర్లకి జీతాలు యిస్తూ "నీకు అప్పచెప్పిన నాల్గు బల్లలు సక్రమంగా సెర్వ్‌చేస్తూ, ప్రక్కబల్లల జోలికివెళ్ళి వాళ్ళ పనుల్లో వేలు దూర్చనందుకు నీకు పది రూపాయలు ఎక్కువ యిస్తున్నా" నన్నాడు హోటల్ ప్రొప్రయిటర్ సర్వేశ్వరరావుతో: డ్యూటీ టైంలో బల్లదగ్గిర లేకుండా షికార్లుచేస్తూ లేజీగా వున్నందుకు ఓ వార్నింగ్ ఇచ్చాడు సర్వర్ అప్పారావుకి.

* * *

ఓనెల తర్వాత హాస్పిటల్ జనరల్ వార్డులో-

"డాక్టర్ ! డాక్టర్ ! తొందరగా రండి నొప్పి భరించలేకపోతున్నా" అన్నాడు బాధతో మెలికలు తిరిగిపోతూ సర్వేశ్వరరావు

"సారీ ! ఈ బెడ్ నాదికాదు" అన్నాడు చిదంబరం చిద్విలాసంగా నవ్వుకొని స్టెతాస్కోప్ ఊపుకొంటూ.

"సిస్టర్ ! హెల్ప్‌మీ!" సిస్టర్: నొప్పి" అంటూ కేకలేశాడు పేషంట్ సర్వేశ్వరరావు. సిస్టర్ వచ్చి ఇంజక్షన్ ఇచ్చి వెళ్ళిపోయింది.

ఓ గంటకి నొప్పి తగ్గింది సర్వేశ్వరరావుకి. ఆ రోజు సూపరింటెండెంట్ రౌండ్స్‌కి వచ్చినప్పుడు డాక్టర్ మీద కంప్లయింటు ఇచ్చాడు సర్వేశ్వరరావు.

ఆ మధ్యాహ్నం డాక్టర్ చిదంబరానికి "వృత్తి ధర్మాన్ని మరిచి, పేషంట్లని సరిగా చూడనందుకు" సంజాయిషీ కోరుతూ ఓ మెమో ఇచ్చాడు హాస్పిటల్ సూపరింటెండెంట్.

—బమిడిపాటి అనంతనారాయణ

గిరుక్కున తిరిగి వో చిలకజోస్యుడి దగ్గిరికి నడిచి- గోడకి బదులుగా అమర్చిన యినపచువ్వ బద్దీల చట్రంమీద యెడం భుజం ఆన్చాడు. ప్యాంటు జేబులోంచి పావలాబిళ్ళ లాగి, జోస్యుడి నూలుకంబళి మీదకి విసిరాడు.

"బైఠో మహరాజ్." అన్నాడు చిలక జోస్యుడు.

అలాగే నుంచుని, "చిలక నొదులు." అన్నాడు రవి.

జోస్యుడు చిలక నొదిలాడు. అది, క్షణకాలం, యోచిస్తున్నట్లుగా చూస్తూ వుండిపోయి — అట్టముక్కల బొత్తిలోంచి వొకటి యివతలికి లాగింది.

ఆ అట్టముక్క అందుకుంటూ, "కూకుండు దొరా," అన్నాడు చిలక జోస్యుడు.

"నువ్వే చూసుకో." అని, కసకసా నమిలినట్లుగా అడుగులు వేశాడు.

యేజీ ఆఫీసు

సెక్రటేరియట్ గేట్ల దగ్గిర ఆగాడు.

ఏమిటన్నట్లు, గేట్ పాస్ చూపెట్టమన్నట్లు చూశాడు గేటు మనిషి. ఎడమ గేట్లోంచి దూరబడి కుడిగేట్లోంచి బయటకొచ్చాడు.

నడుస్తున్నాడు.

ప్రాణాల తణఖా కార్యాలయం. చేవల కార్యాలయం. నడుస్తున్నాడు.

టాంక్‌బండ్ పోలీస్టేషనుకీవలి పార్కులో దూరబడ్డాడు.

రవి, పొద్దుట మంచంమీద పడుకుని పరీక్షలకి పనికొచ్చే మార్షల్ పుస్తకం ప్రిన్సిపుల్స్ ఆఫ్ యికనమిక్స్ చదువుకుంటూ వుండగా; అతని మేనమామ యలమంచిలి లక్ష్మీపతి వొచ్చాడు గదిలోకి.

లేచి కూర్చున్నాడు రవి.

కుర్చీలో శరీరాన్ని కూలబడేసి మేనల్లుడికేసి చూశాడు. కంటికొసలోంచి మేనమామకేసి చూశాడు రవి.

"ముహూర్తం పెట్టించాను" అన్నాడు లక్ష్మీపతి.

"ఢిల్లీ విడిచి రావటాని కిప్పట్లో సెలవు దొరకదని రాశాడుగా రఘు?" అన్నాడు రవి.

లక్ష్మీపతి పింతండ్రి కొడుకు భుజంగరావు కొడుకూ, రఘు పెళ్ళి ఖాయపరిచారు ఆ మధ్య.

"ఆ సంగతి కాదు నీకూ అమ్మడికీ."

కళ్ళు వెడల్పు చేసి మేనమామకేసి చూశాడు రవి.

"ఏంటట్లా చూస్తావ్ యెంగళప్పకి మల్లే!"

"నాకు తెలవకుండా నా పెళ్ళి ముహూర్తం!"

"దీంట్లో తెలవందేముందని- యెప్పుడూ అనుకునేదేగా?"